## హై అలెర్ట్.. హైదరాబాద్ లో "క్లౌడ్ బరస్ట్"..



2లో..


# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం, 09 ఆగస్టు-2025 | balagamtv100@gmail.com | పేజీలు-4


### మధ్యతరగతి, మహిళలకు

# మోదీ కేబినెట్ గుడ్ న్యూస్



ఢిల్లీలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోని వివిధ రంగాలకు సంబంధించిన 5 ప్రధాన పథకాలకు మొత్తం 52,667 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ నిధులు వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చడంతో పాటు, దేశ మౌలిక సదుపాయాలు, విద్యారంగాలను బలోపేతం చేయనున్నాయి. మధ్య తరగతి, మహిళలకు ఉపశమనం కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలలో ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, మహిళలకు ఉపశమనం కలిగించే చర్యలు ఉన్నాయి. మధ్యతరగతి వర్గాలకు చౌక ధరలో ఎల్‌పీజీ అందించేందుకు 30,000 కోట్ల రూపాయల సబ్సిడీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్యాస్ ధరల్లో హెచ్చు తగ్గులు ఉన్న ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ఇది ఎంతో సహాయపడుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రక్షా బంధన్‌కు ఒక రోజు ముందు, మహిళలకు బహుమతిగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు లక్షిత సబ్సిడీని 2025-26లో కూడా కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికోసం ప్రభుత్వం 12,000 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 10.33 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. విద్యా, మౌలిక సదుపాయాల బలోపేతం కేబినెట్ తీసుకున్న ఇతర ముఖ్య నిర్ణయాలలో మౌలిక సదుపాయాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. అస్సాం, త్రిపుర రాష్ట్రాల అభివృద్ధి కోసం కేబినెట్ 4,250 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధి కోసం MERITE పథకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ పథకం కోసం 4,200 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ నిధులతో దేశవ్యాప్తంగా ఉన్న 175 ఇంజనీరింగ్ కళాశాలలు, 100 పాలిటెక్నిక్‌లకు ప్రయోజనం చేకూరు తుంది. ద్దీగా ఉండే చెన్నై-పుదుచ్చేరి రహదారిపై ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి, మరాక్కానం-పుదుచ్చేరి హైవేని 4 లేన్‌లుగా మార్చడానికి 2,157 కోట్ల రూపాయలను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో నిర్మిస్తారు. ప్రస్తుతం చెన్నై, పుదుచ్చేరి, విల్లుపురం, నాగపట్నం మధ్య కనెక్టివిటీ ఉన్న 2 లేన్ల జాతీయ రహదారి 332A (NH-332A), సంబంధిత రాష్ట్ర రహదారులపై ఆధారపడి ఉంది. ఇక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం వల్ల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవన ప్రమాణాలకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయని భావిస్తున్నారు.

## నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను..



### మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

బలగం టీవీ, బోయినిపల్లి:
శ్రీ రాజరాజేశ్వర జలాశయ నిర్వాసితుల సమస్యలు కొరకై ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందించిన ముంపు గ్రామాల ప్రజలు పరిష్కారానికి కృషి చేస్తాను.మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నివాసంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానువాడ వద్ద నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మధ్య మానేరు) నిర్వాసితుల సమస్యల కొరకై శుక్రవారం రోజున ముంపు గ్రామాల ప్రజలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వాసితుల సమస్యలు పూర్తిస్థాయిలోపరిష్కారం కాలేదని, ఈ ప్రభుత్వంలోనైనా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకున్నామని, కానీ ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నదని కాబట్టి మా శ్రీ రాజరాజేశ్వర జలాశయ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే విధంగా ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, మా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈటెల రాజేందర్ ని కలిసి ముంపు గ్రామాల ప్రజలు విన్నవించారు. ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మధ్య మానేరు పోరాట కమిటీ ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, నీలోజిపల్లి మాజీ ఉపసర్పంచ్ చెంచు నాగరాజు, గ్రామస్తులు ఆవుల లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, ఎర్ర శ్రీకాంత్, మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ..
### భీమలింగం వద్ద మునిగిన లోలెవల్ బ్రిడ్జి..

హైదరాబాద్, ఆగస్టు-08: హైదరాబాద్‌లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా వంగిండ మండలంలోని సంగెం సమీపంలో ఉన్న భీమలింగ వద్ద లోలెవల్ బ్రిడ్జిపై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతున్నది. వరద ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతెన పైనుంచి ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేట్లు ఏర్పాటు చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు భారీ వర్షాలకు యాదాద్రి జిల్లా నేలపట్ల వద్ద ఈదుల వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది. అయితే వరదను లెక్కచేయకుండా పలువరు కారులో వాగును దాటేందుకు ప్రయత్నించారు. దీంత కారు కొద్ది దూరం కొట్టుకుపోయి ఆగిపోయింది. అతికష్టంమీద అందులో నుంచి బటయకు దిగిన ఏడుగురు ప్రయాణికులు సురక్షితంగా ఒట్టుకు చేరుకున్నారు.

### నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్‌సాగు

# ప్లాంటేషన్ పూర్తి చేయాలి

- ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్
- ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు..
- లాభసాటి ఆయిల్ పామ్ పంట పై రైతులకు అవగాహన కల్పించాలి..
- సాగు ఆసక్తి చూపిన రైతుల ప్లాంటేషన్ పూర్తి చేసుకునేలా ఫాలో అప్..
- ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 939868240 ఏర్పాటు..
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, మన దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, మొక్కలు డ్రిప్ అంతర్ పంటల పై 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం దాదాపు ఎకరానికి 52,000 వరకు సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1135 ఎకరాల గల 322 రైతులు ఆయిల్ పంప్ అంట సాగుకు ఆసక్తి చూపించారని, 99 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంటా, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్ల పల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నులు లు వరకు రావచ్చని, ఇప్పటి వరకు 14 టన్నులు హార్వెస్టింగ్ చేశారని, టన్ను 18 వేల రూపాయల ధర లభించిందని, పంట దిగుబడి వస్తున్న రైతుల అనుభవాలను కొత్త రైతులకు తెలియజేయాలని, లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 939868240 కు తెలియజేయాలని అన్నారు. పంట లాభం పై అధిక ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, హార్టికల్చర్ అధికారులు వి.గోవర్ధన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల సిబ్బంది గౌరవ

# వేతనం పెంపు




హైదరాబాద్, ఆగస్టు 8 : ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి గౌరవ వేతనాన్ని భారత ఎన్నికల సంఘం పెంచింది. దీనితోపాటు ఆహారం ధరలను కూడా సవరించింది. ప్రిసైడింగ్ అధికారి, లెకింపు సూపర్‌వైజర్‌కు 2014లో రోజుకు రూ.350 ఇచ్చేవారు. ఇప్పుడు దానిని రూ.500కు పెంచింది. పోలింగ్ అధికారికి నాడు రోజుకు రూ.250 ఇవ్వగా.. ఇప్పుడు రూ.400 చేసింది. ఓట్ల లెకింపు సహాయకుడికి నాడు రోజుకు రూ.250 ఉండగా.. ఇప్పుడు రూ.450కి పెరిగింది. క్లాస్-4 సిబ్బందికి రూ.200 నుంచి 350 వరకు,వీడియోసర్వైలెన్స్‌బృందానికిరూ.1,200 నుంచి రూ.3,000 లకు పెంచింది. కంట్రోల్ రూమ్/కాల్ సెంటర్ సిబ్బందికి, మైక్రో అబ్జర్వర్లకు రూ.1,000 నుంచి రూ.2,000లకు గౌరవ వేతనం పెరిగింది. పోలింగ్ సిబ్బంది ఆహారం/రిఫ్రెష్‌మెంట్ రేట్లను రూ.150 నుంచి రూ.500 వరకు ఎన్నికల సంఘం పెంచింది. 2014-16 తర్వాత గౌరవ వేతనాలను సవరించడం ఇదే తొలిసారి.

# పేద ప్రజలకు వరం సీఎం సహాయనిధి పథకం

- ఇల్లంతకుంటలో చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



బలగం టీవీ, ఇల్లంతకుంట:
ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేద ప్రజలకు వరమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం పొందడం గగనంగా మారిందని, దీంతో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తూ విసిగివేసారి పోయారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. దీంతో క్యాంపు కార్యాలయంలో సమర్పించిన అర్జీలను సత్వరమే ఆన్లైన్ చేయడం ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం పొందే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో 18 విడతలుగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పసుల వెంకటి, చిట్టి ఆనంద రెడ్డి తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఎస్ఎల్‌బీసీ పనుల పునరుద్ధరణ

- ఎన్‌జీఆర్ఐ ఆధ్వర్యంలో ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వే
- అధికారులతో మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, ఆగస్టు 8 : ఎస్-ఎల్‌బీసీ సొరంగం పనులను త్వరితగతిన పునరుద్ధ రించేందుకు చర్యలు చేపడుతున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం ప్రత్యేకంగా సమీక్షించారు. మంత్రి మాట్లాడారు. అందులో భాగంగా నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్జీఆర్ఐ) ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వేను, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ద్వారా లిడార్ సర్వేను నిర్వహించనున్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఇరిగేషన్‌శాఖలో 47మంది ఇంజినీర్లకు సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ)లుగా 127మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు (ఏఈఈ)లకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (డీఈఈ)లుగా ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది.

## ప్రైవేటు రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి : కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు-08: కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటి తరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు.మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవ ర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్సూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటుం బాలకు క్షోభను మిగిల్చింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటుంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీఆర్ పేర్కొ న్నారు.రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథ కాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటుంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన సర్కార్

- రెండేండ్లలో ఏమీ చేయలేని సర్కార్ వచ్చే మూడేండ్లలో ఏంచేస్తది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- గువ్వల బీఆర్ఎస్‌ను వీడటం దురదృష్టం : శ్రీనివాస్‌గౌడ్



నాగర్‌కర్నూల్, ఆగస్టు 8 : కాంగ్రెస్ ప్రభు త్వం ఇరవై నెలల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి విమర్శించారు. నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం అచ్చంపేటలో నిర్వహించారు. సమావేశానికి మాజీ మంత్రులతోపాటు మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు బైకాని శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ శాంతకుమారి, అభిలాష్ రావు, పోకల మనోహర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసం చేస్తున్న తీరును వారుఎండగట్టారు.నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మె ల్యే గువ్వల బాలరాజుపార్టీని వీడటం బాధాకరమన్నారు. అచ్చంపేటనియోజకవర్గంలోపార్టీని బలోపేతంచేయాలని కోరారు. రెండేండ్లలో ఏమీ చేయలేని సర్కార్ మూడేళ్లలో ఏం చేస్తదని ఎద్దేవా చేశారు.

# హై అలెర్ట్.. హైదరాబాద్ లో "క్లౌడ్ బరస్ట్"..

## ఈ రాత్రి ఆకస్మిక వరదలు..!



హైదరాబాద్ లో ఇవాళ ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఎక్కడికక్కడ వాహనాలు ఆగిన క్రమంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, ఎల్బీనగర్, నాగోల్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్ మెట్ వంటి ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. ఇక పంజాగుట్ట, ఐకియా, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట్, అత్తాపూర్ ప్రాంతాల్లో వర్ష బీభత్సం కారణంగా ట్రాఫిక్ చాలా నెమ్మదిగా సాగింది. పాతబస్తీలోని సంతోష్ నగర్, చాంద్రాయణగుట్ట, సికింద్రాబాద్, కంటోన్మెంట్ లోని లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు సీఎస్, డీజీపీ, హైడ్రా కమిషనర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేశారు. భారీ వర్ష సూచనపై ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు సీఎం రేవంత్. విపత్తు నిర్వహణ బృందాలను సంసిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 2 రోజులపాటు రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు కురుస్తాయన్న సంకేతాల నేపథ్యంలో.. అన్ని శాఖల అధికారులతో పరిస్థితి సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ లో అర్ధరాత్రి వర్షాలు కారణంగా అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. హైదరాబాద్ లో ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ సిటీలో పెనుగాలులతో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం నమోదవుతోంది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిట్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఉత్తరాఖండ్ లో ఆకస్మిక వరదలకు క్లౌడ్ బరస్ట్ కారణం కావడంతో హైదరాబాద్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## "ఏఐ వినియోగంలో భారత్ టాప్.. తర్వాతే అమెరికా"..



**న్యూఢిల్లీ, ఆగస్టు-08:** ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కొంత పుంతలు తొక్కుతోంది. ఏఐ ప్రతి రంగంలో క్రమంగా విస్తరిస్తూ వస్తోంది. మానవుడికి సాధ్యం కాని.. పరిష్కరించలేని అనేక సమస్యలను ఏఐ క్షణా ల్లో సమాధానం ఇస్తోంది. దీంతో ఇటీవలి కాలంలో ఈ సాంకేతికత వినియోగం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. అటు యువత, ఉద్యోగులు సైతం ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకుని ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారు. ఈ క్రమంలో భారత్ లో ఏఐ వినియోగం క్రమంగా పెరుగుతూ వస్తోంది. దేశంలోని ప్రతి రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. ఈ క్రమంలో ఓపెన్ ఏఐ సంస్థ సీఈవో శామ్ ఆల్ట్ మన్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఓపెన్ ఏఐ సంస్థ సీఈవో శామ్ ఆల్ట్ మన్.. భారత్ లో ఏఐ వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓపెన్ ఏఐకు అమెరికా తర్వాత భారత్ అతిపెద్ద మార్కెట్ అని ఆల్ట్ మన్ అభిప్రాయపడ్డారు. భారత్ లో ఏఐ వినియోగం అతి వేగంగా పెరుగుతోందని ఆయన తెలిపారు. ఈ వేగం చూస్తుంటే త్వరలో అమెరికాను కూడా అధిగమించగలదని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓపెన్ ఏఐ సంస్థ తాజాగా తన లేటెస్ట్ మోడల్ జీపీటీ-5 ను అధికారికంగా విడుదల చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న సంస్థ సీఈవో శామ్ ఆల్ట్ మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు శామ్ ఆల్ట్ మన్ జీపీటీ-5 పై కీలక వ్యాఖ్యలు చేశారు. జీపీటీ-5 శక్తివంతమైనదే కానీ నూటికి నూరు శాతం సరైనది కాదని తెలిపారు. ఈ మేరకు ఓ యూజర్ అడిగిన సాధారణ గణిత ప్రశ్నకు తప్పు సమాధానం ఇవ్వడం ఉదాహరణగా వివరించారు. ఇటీవల సామాజిక మాధ్యమంలో ఒక యూజర్ జీపీటీ-5 పై ఓ గణిత ప్రశ్న వేశాడు.. 19 f 450is how much? అని ప్రాంప్టింగ్ ఇవ్వగా.. దీనికి జీపీటీ-5 తప్పు సమాధానం ఇచ్చింది. 19f 450 అంటే 85.5 అవుతుంది. కానీ జీపీటీ-5.. 505 అని సమాధానం ఇచ్చింది.

## బీజేపీలోకి బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ముహూర్తం ఫిక్స్..!!



**హైదరాబాద్, ఆగస్టు-08:** తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త వ్యూహాలతో మూడు ప్రధాన పార్టీలు ముందుకు వెళ్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రాజకీయంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ లో కీలకంగా వ్యవహరించిన కొందరు నేతలు బీజేపీ తో టచ్ లోకి వెళ్లారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల వేళ బీజేపీలో చేరేందుకు ఈ నేతలు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు.గులాబీ పార్టీ నేతలు వరుసగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. పార్టీ ముఖ్య నాయకత్వం పైన విచారణలు కొనసాగుతున్నాయి. తాజాగా కాళేశ్వరం కమిషన్ నివేదిక పైన ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందనేది కీలకంగా మారుతోంది. అటు బీసీ రిజర్వేషన్ల అమలు పైన ఒత్తిడి పెంచటం ద్వారా రేవంత్ భారీ రాజకీయ వ్యూహం అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో గులాబీ పార్టీకి చెందిన కొందరు నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. తాజాగా బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావుతో భేటీ అయ్యారు. బీజేపీలో చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. 11వ తేదీ తరువాత బాల రాజు సహా మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు బీజేపీ కండువా కప్పుకొనేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలోకి గువ్వల చేరికను రాంచందర్ రావు అధికారికంగా ప్రకటించారు. గువ్వల ఈ నెల 11వ తేదీన బీజేపీలో చేరనున్నారు. ఆయనతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీలో చేరే అవకాశం కనిపిస్తోంది. గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత ఆ పార్టీపై బుధవారం సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపుతానంటూ వేలాది ఫోన్లు వచ్చాయని, ఇంత జరిగినా బీఆర్ఎస్‌లో ఎవ్వరూ తనను పట్టించుకోలేదని బాలరాజు అన్నారు. ఫాం హౌస్ కేసులో వంద కోట్లకు అమ్ముడుపోయానంటూ తనపై అబాండాలు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల ప్రకారమే తనకు ఇచ్చిన రోల్‌ను ఫాంహౌస్‌లో పోషించానని,ఆ విషయంపార్టీపెద్దలకు తెలుసనిన్నారు. బాలరాజు 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లోఅచ్చంపేటఎమ్మెల్యేగారెండుసార్లు విజయం సాధించారు.

## అచ్చంపేట గులాబీ కార్యకర్తలు కొదమ సింహాలు, పెద్ద పులులు


**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**అచ్చంపేట :** అచ్చంపేట గులాబీ కార్యకర్తలు కొదమ సింహాలు, పెద్ద పులుల మాదిరి గర్జిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. నల్లమల్లలో చిరుతలు, పెద్ద పులులు ఉంటాయి.. వారే బీఆర్ఎస్ కార్యకర్తలు అని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆర్ఎస్పీ ప్రసంగించారు.ఇవాళ నాకు చాలా ఆనందంగా ఉన్నది.. చాలా బాధగా ఉన్నది. బాధ గురించి చెప్తా ఎందుకంటే నేను ఏ నల్లమల్ల అడవుల్లో అయితే అక్షరాలు దిద్దానో.. ఏ నల్లమల్ల అడవుల్లో అయితే నడక నేర్చుకున్నానో ఆ అడవుల్లో పార్లమెంట్ అభ్యర్థిగా ఇదే వేదిక మీద పరిచయం అయ్యాను. అప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యే అత్యంత క్రూరంగా ఎక్కడపడితే అక్కడ కేసులు పెడుతూ, భయపెట్టిస్తున్నా.. ఉరికంభం ఎక్కించినా సరే అని చెప్పి గులాబీ జెండాను, కేసీఆర్‌ను వదలం అని మీరందరూ వీరోచితంగా పోరాడారు. కానీ ఇవాళ బాధ అయితున్నది. మీకు అండగా నిలవాల్సిన నాయకుడు బాలరాజు ఇవాళ పార్టీని వీడారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎంతైతే సంతోషపడుతామో.. ఇవాళ అచ్చంపేట ప్రజలు అంత ఆనందంగా ఉన్నారని మాట్లాడుతుంటే నాకు ఆనందం కలుగుతుంది. ఈ ఆత్మీయ సమావేశం అచ్చంపేటకే కాదు తెలంగాణ మొత్తానికి ఒక వార్నింగ్ ఇస్తున్నది. నల్లమల్ల అంటే పిరికి పందలే ఉండరు.. చిరుతలు, పెద్ద పులులు ఉంటారు.. వారే బీఆర్ఎస్ కార్యకర్తలు. మీ స్వప్రయోజనాల



కోసం, స్వార్థం కోసం, అవకాశావాదులుగా మారి, వెన్నుపోటుదారులుగా మారి బయటకు పోయి తల్లి లాంటి పార్టీ మీద రాళ్లు వేస్తే కొదమ సింహాలు, పెద్ద పులులు అయితాం అని అచ్చంపేట కార్యకర్తలు నినదిస్తున్నారు. ఇది గువ్వలకు మాత్రమే వార్నింగ్ ఇవ్వడం లేదు.. మొత్తం తెలంగాణలో గోడమీద పిల్లుల్లాగా, గోతికాడ నక్కల్లాగా కూర్చున్న వాళ్లందరికీ అచ్చంపేట ఒక దిక్సూచిగా మారింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

## దేశంలో అత్యంత సురక్షితమైన టాప్ 10 నగరాలు ఇవే..



### హైదరాబాద్ ఎక్కడుందో తెలుసా..?

**హైదరాబాద్, ఆగస్టు-08:** ప్రస్తుతం ఎక్కడ చూసినా అల్లర్లు, విధ్వంసం, అనిశ్చితి నెలకొన్నాయి. అలాగే ప్రకృతి వైపరీత్యాలూ ముంచుకొస్తు న్నాయి. భారీ వర్షాలు, వరదలు ముంచెత్తున్నాయి. మరోవైపు ట్రాఫిక్, కాలుష్యం సమస్య కూడా విపరీతంగా పెరిగిపోతుంది. దీంతో మానవుడు సురక్షితంగా జీవించ గల చోటు ఏది అనేది ప్రశ్నార్థకంగా మారింది. చోరీలు, మహిళలపై దాడులు, డ్రగ్స్ దందా.. ఇలాంటి సమస్యలతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా సురక్షిత దేశాలు, నగరాలపై అధ్యయనం చేసిన ప్రముఖ సంస్థ నంబియో సేఫ్టీ ఇండెక్స్ తాజాగా 2025 సంవత్సరానికి సంబంధించిన సేఫ్టీ ఇండెక్స్ నివేదికను విడుదల చేసింది. ఈ రిపోర్టులో ప్రజల భద్రత, నేరాల తీవ్రత, మహిళలపై దాడుల రేటు, దొంగతనాలు, మాదక ద్రవ్యాల వినియోగం తదితర అంశాలను ఆధారంగా తీసుకుంది. ఇక నంబియో సేఫ్టీ ఇండెక్స్ విడుదల చేసిన జాబితా ప్రకారం భారత్ లో టాప్-10 సురక్షితమైన నగరాల జాబితాలో కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరు తొలి స్థానాన్ని దక్కించుకుంది. అలాగే రెండో స్థానంలో గుజరాత్ లోని వడోదర నిలిచింది. ఇక ఈ జాబితాలో అహ్మదాబాద్ మూడో స్థానంలో నిలిచింది. అదే రాష్ట్రానికి చెందిన సూరత్ నాలుగో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. ఇక ఈ జాబితాలో రాజస్థాన్ రాజధాని జైపూర్ ఐదో స్థానంలో.. మహారాష్ట్ర రాజధాని నవీ ముంబై ఆరో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. మహారాష్ట్రలోని పూణె తొమ్మిదో స్థానంలో.. అలాగే చండీఘడ్ 10వ స్థానంలో నిలిచింది. ఇక భారత రాజధాని ఢిల్లీ మాత్రం చివరి స్థానంలో ఉంది.టాప్ 10 స్థానాల్లో హైదరాబాద్ కు చోటు దక్కక పోవడం గమనార్హం.ఇక అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో భారత్ 67వ స్థానంలో నిలిచింది.ఈర్యాంకింగ్స్‌లోఇండియా55.8స్కోర్ సాధించింది.

## ఓవైపు హైదరాబాద్‌లో వర్షాలు.. మరోవైపు ఐఎండీ vs తెలంగాణ వెథర్ మెన్స్ ..

**హైదరాబాద్, ఆగస్టు-08:** ఆకస్మిక వర్షాలు, వరదలతో హైదరాబాద్ మహా నగరం అట్టుడుకుతోంది. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ(IMD) హైదరాబాద్ శాఖపై ఎక్స్ వేదికగా పలువురు వాతావరణ నిపుణులు, శాస్త్రవేత్తలు మండిపడ్డారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ నగరంలోని ప్రజలకు IMD రాడార్ అందుబా టులో లేకుండా చేయడాన్ని తప్పుబడుతున్నారు పలువురు వెదర్‌మ్యాన్లు. హైదరాబాద్ నగరానికి రాడార్ సేవలు ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడంతో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనిపై స్పందించిన ఐఎండీ.. మళ్లీ తిరిగి ప్రజలకు సేవలు అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్ రాడార్ సేవలను ప్రజలకు బంద్ పెట్టారని ప్రముఖ వాతావరణ నిపుణుడు తెలంగాణ వెదర్‌మ్యాన్ ఎక్స్ యూజర్ బాలాజీ ఆరోపణలు చేశారు. ఆగస్టు 7 న హైదరాబాద్ వ్యాప్తంగా కుండపోత వర్షం పడింది. దీనికి సంబంధించిన రాడార్ సేవలు పూర్తిగా నిలిపివేసింది ఐఎండీ అని బాలాజీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అలాగే గత రెండు మూడు రోజులుగా రాడార్ పనిచేయడం లేదని పలువురు నెటిజన్లు సైతం హైదరాబాద్ వాతావరణ శాఖను ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్స్ చేశారు. అయితే ఇదే విషయంపై తాజాగా హైదరాబాద్ వాతావరణ శాఖ స్పందించింది. ఈ మేరకు తాజాగా హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ నాగరత్నం ఒక ప్రకటన విడుదల చేశారు.మా దృష్టికి వచ్చిన విషయం ఏమిటంటే, కొందరు వ్యక్తులు తప్పు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ.. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఉద్దేశపూర్వకంగా నిన్న (గురువారం) భారీ వర్షాలు పడుతున్న సమయంలో మా వెబ్‌సైట్‌లో రాడార్ చిత్రాలను ఉద్దేశపూర్వకంగా అప్‌లోడ్ చేయడం నిలిపివేశామని




తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఐఎండీ అనేది భారత ప్రభుత్వానికి చెందిన అధికారిక వాతావరణ సంస్థ, ఇది స్థిరమైన మార్గదర్శకాలు, ప్రామాణిక కార్యకలాప విధానాల ప్రకారం పనిచేస్తోందని, వాటిని ఎప్పటికీ ఉల్లంఘించదు. నిన్న భారీ వర్షాలు పడుతున్న తీవ్ర వాతావరణ పరిస్థితులు సమయంలో మా రాడార్ పూర్తిగా పనిచేస్తోంది. అయితే, ఆ సమయంలో (ఆగస్టు 6 తేదీ నుంచి) కమ్యూనికేషన్ లోపం కారణంగా మా రాడార్ ఉత్పత్తులను వెబ్‌సైట్ లో అప్‌లోడ్ చేయలేకపోయాం.

## భారీ వర్షాల హెచ్చరిక..

### వారికి సీఎం కీలక ఆదేశాలు!

**హైదరాబాద్, ఆగస్టు-08:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 8వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలో భారీ వర్షాలు... సీఎం రేవంత్ కీలక అలెర్ట్ ఇక తాజాగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కీలక ఆదేశాలు ఇచ్చారు.

## వృద్ధులకు టికెట్ పై రాయితీ, ఈ బస్సులకే పరిమితం-


### టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయం..!?

**హైదరాబాద్, ఆగస్టు-08:** టీజీఎస్ ఆర్టీసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న టీజీఎస్ ఆర్టీసీ మరిన్ని ఆకర్షణీయ నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా బస్సు ప్రయాణికుల్లో వృద్ధులకు టికెట్‌పై రాయితీ కల్పించేందుకు ఆర్టీసీ తుది కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఏపీలో ఆర్టీసీ వృద్ధులకు టికెట్‌పై రాయితీ అమలు చేస్తోంది. దీంతో, టీజీఎస్ ఆర్టీసీ సైతం ఈ నిర్ణయం అమలుకు రంగం సిద్దం చేస్తోంది. టీజీఎస్ ఆర్టీసీ వృద్ధులకు టికెట్‌రాయితీ పైన తుది కసరత్తు కొనసాగిస్తోంది. ఆర్టీసీ తన ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి మౌఖికంగా తీసుకెళ్లినట్లు సమాచారం. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను త్వరలోనే కలిసి లిఖితపూర్వ కంగా వివరించాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. టికెట్ రాయితీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమకు తిరిగి చెల్లించేలా ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు సమాచారం. రాయితీ కల్పిస్తే ఆర్టీసీకి ప్రయాణికుల ఆదరణ పెరుగుతుంది. ఇప్పటికే బాలికలు, మహిళల ఉచిత ప్రయాణం కోసం ప్రభుత్వం, ఆర్టీసీ కలిసి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో నిత్యం 34 లక్షలకు పైచిలుకు బాలికలు, మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారు.ఈ పథకం ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసులకు అమలు చేయనున్నారు. ఈ రాయితీ కేవలం తెలంగాణ వాసులకే వర్తిస్తుంది. అయితే వృద్ధులకు కల్పించే రాయితీని అన్ని రకాల బస్సులకు వర్తింపజేసే ప్రతిపాదన ఆర్టీసీలో ఉన్నట్లు తెలుస్తోంది. మహాలక్ష్మి ప్రయాణాల టికెట్ల డబ్బు ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రావడానికి కాస్త సమయం పడుతోంది. ఈ కారణంగా ఉద్యోగులకు జీతాలు, డీజిల్, ఇతర ఖర్చులకు ఎప్పటికప్పుడు చెల్లించేందుకు సంస్థ కొంత ఇబ్బంది పడుతోంది. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పిస్తూనే, ప్రయాణికుల సంఖ్య పెంచే దిశగా ఆర్టీసీ ప్రణాళికలు అమలు చేస్తోంది. ప్రయాణికుల సంఖ్య పెంచేందుకుఆర్టీసీఅధికారులు నూతన మార్గాలపైన ఆర్టీసీ ఫోకస్ చేసింది.

## నారా లోకేశ్ సొంత టీమ్ యాక్టివ్ : చివరికి ఆయన కూడా సైడ్

**హైదరాబాద్, ఆగస్టు-08:** రెండో ఏడాదికే..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్లు కనిపిస్తోన్నాయి. సర్దుబాటు గొడవలు ఇప్పుడిప్పుడే బీజం వేసుకుంటోందనే అంచనాలు ఉన్నాయి.రెండు నెలల కిందట తొలి వార్షికోత్సవాన్ని జరుపుకొంది టీడీపీ కూటమి ప్రభుత్వం. తొలి ఏడాదిని విజయవంతంగా పూర్తి చేసుకుంది. గత ఏడాది జూన్ 12వ తేదీన రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఇతర మంత్రులు ప్రమాణం స్వీకారం చేశారు.రోజులు గడుస్తున్న కొద్దీ కూటమిలో లుకలుకలు నెలకొం టోన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. జనసేన శాసన సభ్యులు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న నియోజకవ ర్గాలతో పాటు, ఆ పార్టీ బలంగా ఉన్న చోట్ల తెలుగుదేశం పార్టీ పెత్తనం, ఆధిపత్య ధోరణి అధికమౌతూ వస్తోందని చెబుతున్నారు.ఈ పరిణామాల మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్.. సొంతంగా తనకంటూ ఓ ఇమేజ్, బ్రాండ్ ను సృష్టించుకుంటోన్నారని, ఈ క్రమంలో పవన్ కల్యాణ్ ను పక్కన పెట్టాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం ఊపందుకుంటోంది. దీనికి మరింత బలాన్ని చేకూర్చేలా.. రైజ్ సర్వే సంస్థ చీఫ్ ప్రవీణ్ పుల్లట ఓ ట్వీట్ చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎదగాలని నారా లోకేష్ ప్రయత్నాలు సాగిస్తోన్నారని, దీనికోసం తన సొంత టీమ్ ను రంగంలోకి దించారనేది దీని సారాంశం.ఈ క్రమంలో నారా లోకేష్ ఇప్ప టికే సొంత టీమ్ ను ఏర్పాటు చేసుకున్నారని, పలు మంత్రిత్వ శాఖలను కూడా పర్యవేక్షిస్తోన్నారని ప్రవీణ్ పుల్లట వెల్లడించారు. ఫలితంగా వచ్చే రెండు సంవత్సరాలు.. ఏపీ రాజకీయాలకు అత్యంత కీలకంగా మారబోతోన్నాయని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో ఏపీ రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని అంచనావేశారు.అదే నిజమైతే.. దీనికి టీడీపీ కూటమి భాగస్వామ్య పార్టీ జనసేన ఎలా స్పందిస్తుం దనేది చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా నారా లోకేష్ ప్రాజెక్ట్ కావడం అంటే.. దాదాపుగా పవన్ కల్యాణ్ ను సైడ్ చేసినట్టే అవుతుందనేదనడంలో సందేహాలు అక్కర్లేదు. దీనికి పవన్ కల్యాణ్ గానీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అంగీకరిస్తారా? అనేది ఆసక్తికరం.







# ట్రంప్ తో కంప్లీట్ కటీఫ్- బాంబు పేల్చిన మోదీ



టారిఫ్ లతో భారత్ సహా అన్ని దేశాలనూ బెంబేలెత్తిస్తోన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రష్యాతో సత్సంబంధాలను కొనసాగిస్తోన్నందున భారత్ పై కొరడా ఝుళిపిస్తోన్నారు. క్రమంగా ఇది రెండు దేశాల మధ్య తీవ్ర అగాథాన్ని సృష్టిస్తోంది. దౌత్య సంబంధాలు దెబ్బతినేంత వరకూ వెళ్లిందీ పరిస్థితి. రష్యాను డొనాల్డ్ ట్రంప్ బద్ధశత్రువుగా పరిగణిస్తోన్నారు. ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న.. ప్రత్యేకించి- క్రూడాయిల్ కొనుగోలు చేస్తోన్న దేశాలన్నింటిపైనా విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో భారత్ పై ఇప్పటికే ఏకాఏకిన 50 శాతం అదనపు టారిఫ్ లను విధించారు డొనాల్డ్ ట్రంప్. దీనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. తొలుత- 25 శాతంతో సరిపెట్టుకున్నాడనుకున్నప్పటికీ- ఆ తరువాత తాజాగా మరో 25 శాతం అదనపు వడ్డింపులు వడ్డించారు. ఫలితంగా భారత్ పై 50 శాతం టారిఫ్ భారం పడింది. ఇది ఇక్కడితో ఆగేలా కనిపించట్లేదు. రష్యా నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేసే దేశాలపై మరో విడత టారిఫ్ పెంచడానికి, ఆంక్షలు విధించడానికి అవకాశాలు లేకపోలేదని డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్చరించారు. సెకెండరీ ఆంక్షలు మరింత కఠినంగా ఉంటాయనీ పేర్కొన్నారు. తాజాగా భారత్ తో ట్రేడింగ్ చర్చలపై మరోసారి తన వైఖరిని బయటపెట్టారు డొనాల్డ్ ట్రంప్. టారిఫ్ అంశంపై భారత్ తో గానీ.. ఆ దేశ ప్రతినిధులతో గానీ చర్చించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించుకునేంత వరకూ భారత్ తో ఎటువంటి ట్రేడ్ నెగోషియేష్స్ కూడా ఉండబోవని స్పష్టం చేశారు. ఈ పరిణామాల మధ్య ప్రధాని నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్ లో మాట్లాడారు. కొద్దిసేపటి కిందటే ఈ సంభాషణ సాగింది. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా వెల్లడించారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలు ఈ సందర్భంగా వారి మధ్య చర్చకు వచ్చాయి. తమ రెండు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని మోదీ- పుతిన్ పునరుద్ఘాటించారు. రష్యా నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేయడాన్ని మోదీ సమర్థించుకున్నారు. దేశ ప్రయోజనాలు, ఆర్థిక స్థిరత్వం కోసం మున్ముందు క్రూడాయిల్ కొనుగోళ్లు కొనసాగుతాయనీ స్పష్టం చేశారు.



## జగన్ అరెస్టు ఫిక్స్..! డేట్ మాత్రం..!

## తేల్చేసిన బీజేపీ ఎమ్మెల్యే ..!

ఏపీ మద్యం కుంభకోణంలో సీఐడీ సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే కీలక నిందితుల్ని అరెస్టు చేశారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ అరెస్టు అవుతారన్న ప్రచారాన్ని కూటమి నేతలు తెరపైకి తెస్తున్నారు. అయితే సిట్ మాత్రం దీనిపై నోరు విప్పట్లేదు. అయినా జగన్ అరెస్టు చర్చ మాత్రం జరుగుతూనే ఉంది. ఇదే క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తనను ఓడించినందుకు రాష్ట్రం అభివృద్ధి కాకూడదనే మనస్తత్వంతో మాజీ సీఎం జగన్ ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకూడదని జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శిం చారు. మళ్లీ తానే అధికారంలోకి వస్తానన్న భ్రమలో జగన్ ఉన్నారని నల్లమిల్లి తెలిపారు. వైసీపీ మునిగిపోయే నావ అని, అందుకే ఆ పార్టీ కార్యక్రమాల్లో సీనియర్ నేతలు పాల్గొనడం లేదని బీజేపీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు లిక్కర్ స్కాంలో జగన్ అరెస్టుపైనా ఆయన స్పందించారు. లిక్కర్ స్కాంలో వైఎస్ జగన్ అరెస్ట్ ఖాయమని, అయితే ఎప్పుడు అరెస్టు అవుతారో డేట్ మాత్రం చెప్పలేమని నల్లమిల్లి వెల్లడించారు. అరెస్ట్ మాత్రం ఖాయమన్నారు. లిక్కర్ స్కాంలో నిందితులు బిగ్‌బాస్ ఎవరో చెప్పినట్లుగా సిట్ వద్ద వీడియో ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటి ఆధారంగా జగన్ ను అరెస్టు చేయడం ఖాయమని నల్లమిల్లి వెల్లడించారు. గతంలో చంద్రబాబుని ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులు అరెస్టు చేశారని ఆయన గుర్తుచేసుకున్నారు.

## ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు జడ్జిలకు పదోన్నతి



ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు జడ్జిలకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లు పూర్తి స్థాయి న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు శుక్రవారం నాడు కేంద్ర న్యాయ శాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఏపీ సహా ఆరు రాష్ట్రాల్లోని 16 మంది హైకోర్టు న్యాయమూర్తులకు పదోన్నతి కల్పించాలని ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫారసు చేసింది. దీనికి తాజాగా రాష్ట్రపతి ఆమోదం తెలిపడంతో కేంద్ర న్యాయ శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

## గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి..

- నలుగురికి తీవ్ర గాయాలు



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం నగరంలోని ఫిషింగ్ హార్బర్ ఏరియాలో గురువారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. ఫిషింగ్ హార్బర్ ఏరియాలోని హిమాలయ బార్ దగ్గర గురువారం సాయంత్రం ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఓటమి తప్పదని కూటమికి అర్థమైంది..

- అందుకే దాడులు చేశారు.. పులివెందుల అల్లర్లపై వైఎస్ జగన్



అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలని కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కూటమి దాడులను బలంగా తిప్పికొడదామని పిలుపునిచ్చారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా ఎమ్మెల్సీ రమే శ్‌పై టీడీపీ కార్యకర్తలు చేసిన దాడిని జగన్ ఖండించారు. పులివెం దులలో జరిగిన అల్లర్లలో గాయపడిన వైసీపీ నాయకులతో వైఎస్ జగన్ ఫోన్‌లో మాట్లాడారు. వైసీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదని కూటమి నేతలకు అర్థమైందన్నారు. అందుకే భయోత్పాతం సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి నాయకుల అనైతిక కార్యక్రమాలు అన్నింటినీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఆ దేశ అధ్యక్షుడి అరెస్ట్‌పై ట్రంప్ బంపరాఫర్..



వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుకు దారితీసే సమాచారం అందించిన వారికి అమెరికా ప్రభుత్వం భారీ రివార్డును ప్రకటించింది. దీనిని ట్రంప్ ప్రభుత్వం 50 మిలియన్ డాలర్ల(సుమారు రూ. 438 కోట్లు)కు పెంచింది. ఈ బహుమతి మొత్తం 9/11 దాడుల తర్వాత ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ అరెస్టుకు ప్రకటించిన రివార్డు కంటే ఎక్కువ కావడం విశేషం. కొన్నేళ్లుగా అమెరికాకు కొరకరాని కొయ్యగా మారిని నికోలస్ మదురోను ఎలాగైనా తమ దారిలోకి తెచ్చుకోవాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. వెనెజులా అధ్యక్షుడిపై ఆరోపణలు ఏమిటి? అమెరికా ప్రభుత్వం నికోలస్ మదురోపై ప్రధానంగా డ్రగ్స్ స్మగ్లింగ్ ఆరోపణలు చేసింది. ప్రపంచంలోని అతిపెద్ద డ్రగ్స్ స్మగ్లర్లలో మదురో ఒకరని, కార్టెల్స్‌తో కలిసి అమెరికాలోకి ఫెంటానిల్ కలిపిన కొకైన్ సరఫరా చేశారని ఆరోపించారు. ఈ ఆరోపణలు కొత్తవేమీ కావు. మదురోపై మొదటిసారిగా 2020లో ట్రంప్ మొదటి పదవీకాలంలో న్యూయార్క్‌లోని ఒక ఫెడరల్ కోర్టులో నార్కో టెర్రరిజం, కొకైన్ దిగుమతి కుట్ర కేసులు నమోదయ్యాయి. అప్పుడు 15 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించారు. బైడెన్ ప్రభుత్వంలో ఇది 25 మిలియన్ డాలర్లకు పెరిగింది. ఇప్పుడు మళ్లీ ట్రంప్ అధికారంలోకి వచ్చాక, ఈ రివార్డును 50 మిలియన్ డాలర్లకు రెట్టింపు చేశారు. ఈ చర్య మదురోపై అమెరికా ప్రభుత్వం ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తుంది. ఒత్తిడి, బేరసారాలు అమెరికా తీవ్ర ఒత్తిడి, భారీ బహుమతి ఉన్నప్పటికీ నికోలస్ మదురో అధికారంలో కొనసాగుతున్నారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇతర లాటిన్ అమెరికన్ దేశాలు అతని 2024 ఎన్నికల విజయాన్ని మోసపూరితమైనదిగా పరిగణించి, అతని ప్రత్యర్థిని అధ్యక్షుడిగా గుర్తించాయి, కానీ మదురో వాటిని లెక్క చేయలేదు. అయితే ఇటీవల అమెరికా ప్రభుత్వం, వెనెజులా మధ్య కొన్ని బేరసారాలు జరిగాయి. వెనెజులాలో బందీలుగా ఉన్న 10 మంది అమెరికన్ పౌరుల విడుదల కోసం ఒక ఒప్పందం చేసుకున్నారు. దీనికి ప్రతిగా, అమెరికా కొన్ని వెనెజులా వలసదారులను తిరిగి తీసుకునేందుకు అనుమతించింది. అంతే కాకుండా అమెరికా చమురు సంస్థ షెవ్రాన్ గతంలో ఆంక్షల కారణంగా నిలిపివేసిన డ్రిల్లింగ్ ను మళ్లీ ప్రారంభించడానికి కూడా అనుమతి లభించింది. వెనెజులా ప్రతిస్పందన అమెరికా ప్రకటనపై వెనెజులా కూడా స్పందించింది. ఆ దేశ విదేశాంగ మంత్రి ఇవాన్ గిల్, ఈ రివార్డును జాలిగా అభివర్ణించారు. ఇది ఒక 'చౌక రాజకీయ ప్రచారం' అని విమర్శించారు. అమెరికా అటార్నీ జనరల్ తన వైఫల్యాలను దాచుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని గిల్ ఆరోపించారు.

## శశి థరూర్ బిగ్ యూటర్న్ ?

### ఉపరాష్ట్రపతి ఛాన్స్ వేళ రాహుల్ కు మద్దతుగా..!



కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడేం జరుగుతుందో తెలియదనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. ఇందుకు మద్దతుగా ఎన్నో ఉదాహరణలు గతంలో చూశాం. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి కేరళలోని తిరువనంతపురం ఎంపీగా వరుసగా మూడుసార్లు గెలిచిన సీనియర్ నేత, అపర మేథావిగా పేరు తెచ్చుకున్న శశి థరూర్ తనకు పార్టీలో తగిన గౌరవం దక్కడం లేదని అలిగి ఈ మధ్య ప్రధాని మోడీకీ, బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అక్కడా ఆయన పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో ఏం చేయాలో తెలియక మల్లగుల్లాలు పడుతున్న థరూర్ కు తిరిగి కాంగ్రెస్ పార్టీయే ఓ బంపర్ ఆఫర్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా థరూర్ ను నిలబెట్టే దిశగా చర్చలు జరుగుతున్నాయి. దీంతో థరూర్ కూడా ఇప్పుడు రూటు మార్చేశారు. నిన్న మొన్నటి వరకూ ఆపరేషన్ సిందూర్ సహా పలు అంశాల్లో కాంగ్రెస్ తో విభేదించిన ఆయన.. ఇప్పుడు లోక్ సభలో విపక్ష నేత రాహుల్ కు మద్దతుగా మాట్లాడారు. నిన్న కర్నాటక, మహారాష్ట్రల్లో ఓట్ల చోరీకి సంబంధించి ప్రెస్ మీట్ పెట్టిన రాహుల్ గాంధీ.. కీలక ఆధారాలు బయట పెట్టారు. దీంతో ఇరుకునపడ్డ కేంద్రం, బీజేపీ ఎదురుదాడికి దిగుతున్నాయి. ఇలాంటి కీలక సమయంలో రాహుల్ గాంధీకి మద్దతుగా థరూర్ ఇవాళ ఉదయం ఓట్వీట్ చేశారు. ఇందులో ప్రజాస్వామ్యం చాలా విలువైనది అంటూ సూక్తులు కూడా వల్లించారు. రాహుల్ చేసిన ఆరోపణలపై తక్షణంచర్యలు తీసుకోవాలని కేంద్రం, ఈసీని థరూర్ డిమాండ్ చేశారు.

# ఎంజీయూ వివిధ విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ల నియామకం



రామగిరి, ఆగస్టు 07 : నల్లగొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వివిధ విభాగాలకు వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆదేశాల మేరకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు(బీఓఎస్) ను నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంజీయూకు చెందిన సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డిని బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి బీఓఎస్‌గా, సోషల్ వర్క్ విభాగానికి డాక్టర్ శ్రీధర్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం), హిస్టరీ అండ్ టూరిజం విభాగానికి ప్రొఫెసర్ కె.విజయబాబు (కాకతీయ విశ్వవిద్యాలయం), పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌కు ప్రొఫెసర్ డాక్టర్ ఏవిఎన్ రెడ్డి (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం) నియమితులయ్యారు. సిలబస్ తయారీ, పాఠ్యాంశాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ విధానం, వివిధ విద్యాంశాల ప్రణాళిక రూపకల్పనలో వీరు ప్రధాన పాత్ర పోషించనున్నారు. రెండు సంవత్సరాల పాటు వీరు సేవలందించనున్నారు.

## రిటైర్మెంట్ ప్లానింగ్ అంటే ఇది!.. లంచంలో ఏపీలోనే సరికొత్త రికార్డు!!



ఏపీలో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఒక సంచలనాత్మకమైన కేసును ఛేదించి రాష్ట్రప్రభుత్వ యంత్రాంగంలో పాతుకుపోయిన అవినీతిని మరో సారి బయటపెట్టింది. పదవీ విరమణకు కేవలం మూడు వారాల ముందు భారీ అవినీతికి పాల్పడిన గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజినీర్ అబ్బవరపు శ్రీనివాస్ ఏసీబీ వలకు చిక్కారు. ఈ సంఘటన రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద లంచం కేసుల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఉన్నతాధికారి ఇంత మొత్తంలో లంచం డిమాండ్ చేయడం, దాని కోసం ఒక పక్కా ప్లాన్ చేసి చివరకు పట్టుబడటం అందరినీ విస్మయానికి గురి చేసింది. ఓ పనికి రూ.5 కోట్లు డిమాండ్ చేసిన ఆ అధికారి నోట్ల కట్టలతో అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఈ భారీ లంచం కుంభకోణం వివరాలు ఇలా ఉన్నాయి. ఏకలవ్య పాఠశాలల నిర్మాణ కాంట్రాక్టును దక్కించుకున్న సత్యసాయి కన్‌స్ట్రక్షన్ అధినేత కృష్ణంరాజుకు ప్రభుత్వం నుంచి రూ.35.5 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. ఈ బిల్లుల విడుదలకు గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజినీర్ అబ్బవరపు శ్రీనివాస్ అడ్డుపడి, వాటిని క్లియర్ చేయడానికి ఏకంగా రూ.5 కోట్లు లంచం డిమాండ్ చేశాడు. ఈ భారీ మొత్తం విని షాక్ అయిన కృష్ణంరాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు లంచం డీల్‌లో భాగంగా శ్రీనివాస్‌కు టోకెన్ అడ్వాన్స్‌గా రూ.25 లక్షలు ఇస్తుండగా.. విశాఖపట్నం, విజయవాడ ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే శ్రీనివాస్ మరికొన్ని రోజుల్లో రిటైర్మెంట్ కాబోతున్నాడు. ఈ నెలాఖరుకు పదవి నుంచి దిగిపోబోతున్న శ్రీనివాస్.. రిటైర్మెంట్‌కు ముందు వీలైనంతం ఎక్కువ అక్రమ సంపాదనను పోగేసుకోవాలని భావించి ఈ కుంభకోణానికి పాల్పడినట్లు స్పష్టమవుతోంది. అయితే అతని ప్లాన్ పూర్తిగా బెడిసికొట్టింది. రిటైర్మెంట్ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన సమయంలో ఇప్పుడు జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. ఈ సంఘటన అవినీతికి పాల్పడిన వారు ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా చివరికి చట్టానికి చిక్కక తప్పదని నిరూపించింది. ఇది ప్రభుత్వ ఉద్యోగులకు ఓ హెచ్చరికగా నిలుస్తుంది. గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజినీర్ అబ్బవరపు శ్రీనివాస్ అరెస్ట్ అనంతరం ఏసీపీ అధికారులు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏసీబీ చరిత్రలో ఇంత మొత్తంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన సందర్భం లేదన్నారు. శ్రీనివాస్‌పై అనేక అవినీతి ఆరోపణలు, అక్రమాస్తుల కేసులో ఉన్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ తన తీరును మార్చుకోలేదని తెలిపారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమేనని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో మరోసారి చాటి చెప్పింది. 10 లక్షలకు పైగా లంచం తీసుకున్న కేసులో అరుదుగా ఉండగా.. ఏకంగా కోట్లలో లంచం డిమాండ్ చేసి ఓ ఉన్నతాధికారి దొరికిపోవడం సంచలనం సృష్టించింది. ఈ కేసు ఏసీబీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది. ఈ సంఘటన ప్రభుత్వ యంత్రాంగంలో నిఘా పెంచాల్సిన అవసరం గురించి స్పష్టం చేస్తోంది.

## విద్యార్థులకు భారీ శుభవార్త.. 5



## రోజులు సెలవులు..!

విద్యార్థులకు గుడ్ న్యూస్. ఆగస్టులో వరుస సెలవులు రానున్నాయి. ఆగస్టు 15 వ తేదీలోపే స్కూల్స్ కు వరుసగా సెలవులు ఉండనున్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోని స్కూల్, కాలేజీ విద్యార్థుల తోపాటు ఉద్యోగులకు కూడా ఈ నెలలో వరుస సెలవులు వస్తున్నాయి. ఇందుకు కారణంగా ఆగస్టు నెలలో పండగలు, ప్రత్యేక రోజులు అధికంగా ఉండటమే. అయితే రోజూ చదువులోపడి తలమునకలు అవుతున్న స్టూడెంట్స్ బిగ్ రిలీఫ్ లభించనుంది. ఓ పాతికేళ్ల కిందట పాఠశాలలో ఉన్న టైమింగ్స్ కు ఇప్పటి టైమింగ్స్ కు పొంతన లేకుండా పోయింది. మారుతున్న జీవన విధానం, పోటీ ప్రపంచం కారణంగా పరిస్థితులు మారిపోయాయి. అప్పట్లో స్కూల్ అంటే ఉదయం 10కి మొదలై.. సాయంత్రం 4.30కి ముగిసేది. చివర్లో గేమ్స్ పీరియడ్ కూడా ఉండేది. దీంతో విద్యార్థులు ఆడుతూ పాడుతూ స్కూల్ కు వెళ్లేవారు. బుక్స్ కూడా చాలా తక్కువ ఉండేవి. కానీ ఇప్పుడు మారిపోయింది. ఉదయం 8.30 కే స్కూల్ ప్రారంభమైపోతుంది. సాయంత్రం5వరకూ ఉంటుంది. ఆ తర్వాత ట్యూషన్ పేరుతో రాత్రి 7 అయిపోతుంది. దీంతో విద్యార్థులు కాస్త రిలీఫ్ గా ఉండేది హాలీడేస్ లోనే. ఈసారి ఆగస్టు 9న రాఖీ పండుగ నేపథ్యంలో ఆ రోజు శనివారం స్కూళ్లకు సెలవు ఉంది. అలాగే ఆగస్టు 10న ఆదివారం కావడంతో వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చాయి. ఆగస్టు 11 నుంచి 4 రోజులు స్కూలుకు వెళ్తే.. 5వ రోజు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం కారణంగా సెలవు ఉంది. అంటే ఆ రోజున స్కూల్‌కు వెళ్లి స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాలి. ఆ తర్వాత సెలవు ఉంటుంది. ఆ తర్వాత ఆగస్టు16న కృష్ణాష్టమి కావడంతో ఆ శని




## 'ఫౌజీ' రిలీజ్ డేట్‌పై కొత్త ప్లాన్.. డార్లింగ్ వచ్చేది అప్పుడేనా..?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఫౌజీ కూడా ఒకటి. పీరియాడిక్ వార్ చిత్రంగా ఈ సినిమాను మేకర్స్ రూపొందిస్తున్నారు. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పుడు తాజాగా ఓ వార్త సినీ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఫౌజీ చిత్రాన్ని 2026 ఏప్రిల్ నెలలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఆ నెలలో వచ్చే గుడ్ ఫ్రైడే లాంగ్ వీకెండ్‌పై మేకర్స్ కన్నేసినట్లు సినీ సర్కిల్స్ టాక్. ఈ లోగా సినిమా షూటింగ్ ముగించేందుకు ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. ఆయన మరో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో 'స్పిరిట్' చిత్రాన్ని ప్రారంభించక ముందే ఫౌజీ చిత్ర షూటింగ్ పూర్తి చేయాలని చూస్తున్నాడట. ఇక ఈ సినిమాలో అందాల భామ ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయం కానుంది. ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.



## ప్రభాస్ , అనుష్క నోటి నుంచి ఒకేసారి పెళ్లి మాట



ప్రభాస్ పెళ్లి గురించి చాలా ఏళ్ల నుంచి అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రతి ఏడాది తన పెళ్లిని వాయిదా వేసుకుంటూ వెళ్తున్నాడు డార్లింగ్ ప్రభాస్. హీరోయిన్ అనుష్కతో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడని.. వీరిద్దరు త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారంటూ అనేక వార్తలు తెర మీదకు వచ్చాయి. దీనికి తగ్గట్టు అనుష్క, ప్రభాస్ రిలేషన్ ఉన్నట్టు కనిపించింది. బాహుబలి తరువాత అనుష్క సినిమాలకు దూరం ఉంది. ప్రభాస్‌తో పెళ్లి కోసమే అనుష్క సినిమాలు చేయడం లేదని పుకార్లు షికార్లు చేశాయి. అయితే తాము మంచి స్నేహితుల మని అంతకు మించి ఏమీ లేదని వీరిద్దరు క్లారిటీ ఇవ్వడంతో ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పడింది. ఇక 'ఆదిపురుష్' సినిమా హీరోయిన్ కృతి సనన్‌తో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడని గుసగుసలు వినిపించాయి. షూటింగ్‌లో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందనే వార్తలు బయటకు వచ్చాయి. ఈ వార్తలకు బలం చేకూరుస్తూ 'ఆదిపురుష్' తరువాత వీరిద్దరు క్లోజ్‌గా మూవ్ కావడంతో వీరు ప్రేమ నిజమే అని అనుకున్నారంతా. కృతి సనన్‌తో ప్రేమ వ్యవహారం గురించి ప్రభాస్‌నే స్వయంగా ప్రశ్నించారు బాలకృష్ణ. తన అన్‌స్టాప్‌బుల్ షోకు గెస్ట్‌గా వచ్చిన ప్రభాస్‌ను కృతి సనన్‌తో ఎఫైర్ గురించి ప్రభాస్‌ను బాలకృష్ణ నేరుగానే ప్రశ్నించాడు. బాలకృష్ణ ప్రశ్నలకు ప్రభాస్ సమాధానం దాటవేసిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో చాలానే వైరల్ అయ్యాయి. అయితే కృతి సనన్ వేరే వ్యక్తితో రిలేషన్‌తో ఉండటంతో ప్రభాస్‌తో ఎఫైర్ కేవలం రూమర్ అని తేలిపోయింది. ప్రభాస్ పెళ్లి గురించి చాలా ఏళ్ల నుంచి అభిమాను లు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో అనుష్క, ప్రభాస్ గురించి మరోసారి చర్చ సాగుతోంది, ప్రభాస్ ఇటీవలే మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఈ సినిమాలో ఓ సన్నివేశంలో పెళ్లి గురించి ప్రస్తావన వచ్చింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారని ప్రభాస్‌ను ప్రశ్నిస్తారు. అది ఇప్పుడు అవసరమా అంటూ ప్రభాస్ కౌంటర్ ఇవ్వడం కనిపించింది. అలాగే అనుష్క తాజాగా నటించిన 'ఘాటీ' సినిమాలో కూడా పెళ్లి ప్రస్తావన వచ్చింది. పెళ్లి కోసం వెయిటింగ్ అని అనుష్క చెప్పడం కనిపించింది. అనుష్క, ప్రభాస్ ఇద్దరూ కూడా తమ సినిమాల్లో పెళ్లి ప్రస్తావన తీసుకురావడం అభిమానులకు ఆనందాన్ని ఇచ్చింది.

## ఇంచు కూడా కదలనంటున్న జడల్..

### 'ప్యారడైజ్'లో ఆడి తీరు ఇదే..!




న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న మోస్ట్ రా అండ్ వయొలెంట్ చిత్రం 'ది ప్యారడైజ్' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తుండటంతో ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. వారి అంచనాలకు తగ్గట్లుగా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు మేకర్స్. ఇక నేడు 'ది ప్యారడైజ్' చిత్రంలోని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. జడల్ అనే పాత్రలో నాని లుక్ కేక పెట్టిస్తుంది. అయితే, అతని పాత్రకు సంబంధించిన తీరును తాజాగా మరో పోస్టర్ ద్వారా వెల్లడించారు. "ఆడి తీరు.. నేను ఇంచు కూడా కదల.. యుద్ధాన్ని మొదలుపెట్టండి.. వెయిటింగ్" అంటూ నాని సెంటర్‌లో కుర్చీ వేసుకుని కూర్చున్న తీరు అదిరిపోయింది. నాని లుక్స్‌లో ఫైర్ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. ఇక ఈ సినిమాను ఎప్పుడెప్పుడు బిగ్ స్క్రీన్‌పై చూద్దామా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్నారు. 2026 మార్చి 26న ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

# 'కూలీ'తో పాటు వస్తున్న 'శివ' ట్రైలర్..!

అక్కినేని నాగార్జున కెరీర్‌లో కల్ట్ చిత్రంగా నిలిచింది 'శివ'. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఈ సినిమాతో ఇండియాని షేక్ చేశాడు. అప్పట్లో ఈ సినిమా క్రియేట్ చేసిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ సినిమాతో నాగార్జున స్టార్‌డమ్ ఒక్కసారిగా పెరిగిపోయిందని చెప్పాలి. ఇక ఈ సినిమా గురించి గత కొన్నేళ్లుగా ఒకే ప్రశ్న వినిపిస్తోంది. శివ రీ-రిలీజ్ ఎప్పుడు..?అయితే, తాజాగా ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు నాగార్జున. శివ లాంటి క్లాసిక్ కల్ట్ చిత్రం త్వరలోనే రీ-రిలీజ్ అవుతుందని ఆయన తెలిపాడు. ఇక ఈ చిత్రాన్ని 4K డాల్బీ అట్మోస్‌తో రీ-రిలీజ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించాడు. అయితే, ఈ చిత్ర రీ-రిలీజ్ ట్రైలర్‌ను సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లేటెస్ట్ చిత్రం 'కూలీ'తో పాటు థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు నాగ్ తెలిపాడు. 'కూలీ'లో సైమన్ అనే పాత్రలో నాగ్ నటిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. దీంతో కూలీ చిత్రాన్ని వీక్షించే అభిమానులకు శివ ట్రీట్ ఇవ్వబోతున్నాడు. మరి ఈ కల్ట్ చిత్రం రీ-రిలీజ్ ఎప్పుడు ఉంటుందో.. ఈ ట్రైలర్ కట్ ఎలా ఉంటుందో తెలియాలంటే మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే.



## 'వార్ 2' ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఫిక్స్.. ఎప్పుడు, ఎక్కడంటే..?



బాలీవుడ్ ప్రెస్టీజియస్ బ్యానర్ యష్ రాజ్ ఫిల్మ్స్ నుంచి రాబోతున్న స్పై యాక్షన్ చిత్రం 'వార్ 2'కోసం యావత్ ఇండియన్ సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఆగస్టు 14న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది. అయితే, ఈ సినిమాను తెలుగులో నిర్మాత నాగవంశీ రిలీజ్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమాను తెలుగులో ప్రమోట్ చేసేందుకు ఆయన సిద్ధమయ్యారు. 'వార్ 2' చిత్ర ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించేందుకు డేట్ అండ్ టైమ్ ఫిక్స్ చేశారు. ఆగస్టు 10న యూసుఫ్‌గూడలోని పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. మరి ఈ ఈవెంట్‌కు గెస్టుగా ఎవరు వస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## కామెడీ ఎంటర్‌టైనర్ 'బకాసుర రెస్టారెంట్' రివ్యూ



ప్రముఖ కమెడియన్‌లు ప్రవీణ్ వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం అయిన ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మించారు. కామెడీ ఎంటర్‌టైనింగ్‌గా వచ్చిన ఈ సినిమాలో షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఎలా ఉంది అనేది రివ్యూలో చూసుకుంటే.?సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన పరమేశ్వర్ (ప్రవీణ్) తన నలుగురు స్నేహితులతో కలిసి ఒకే రూమ్‌లో ఉంటూ జీవనం సాగిస్తుంటాడు. తనకు ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం ఉద్యోగం చేస్తుంటాడు. అయితే ఎలాగైనా ఒక రెస్టారెంట్ పెట్టాలనేది పరమేశ్వర్ కల. ఒకసారి తన స్నేహితులతో ఈ విషయం చెప్పగా.. డబ్బుల కోసం యూట్యూబ్‌లో దెయ్యాల వీడియోలు చేద్దామని సలహా ఇస్తారు. అనుకున్నట్లుగానే వాళ్ళు చేసిన మొదటి వీడియో బాగా వైరల్ అవుతుంది. రెండో వీడియో కోసం ఒక పాడు బడిన బంగ్లాకి వెళతారు. అక్కడ వారికి ఒక మంత్రాలతో ఉన్న పుస్తకం దొరుకుతుంది. దీంతో దానిని వెంటబెట్టి రూమ్‌కి తెచ్చుకుంటారు. ఈ పుస్తకంలో ఉన్నట్లుగా మంత్ర పూజ చేయగా, 200 ఏళ్ల నాటి ఆత్మ ఒక నిమ్మకాయలోకి వస్తుంది. ఆ ఆత్మకు విపరీతమైన ఆకలి. ఇంట్లో ఉన్న ఆహారం మొత్తాన్ని తినేస్తుంది. ఆ నిమ్మకాయలోని ఆత్మను కట్టడి చేయడానికి ప్రయత్నిస్తుండగా, పరమేశ్వర్ రూమ్‌లోకి వచ్చిన అంజిబాబు (ఫణి) శరీరంలోకి ఆ ఆత్మ ప్రవేశిస్తుంది. ఇప్పుడు అంజిబాబు శరీరంలో ఉన్న ఆత్మను వదిలించడానికి పరమేశ్వర్ అతని స్నేహితులు ఎలాంటి ప్రయత్నాలు చేశారు? అసలు బక్క సూరి (వైవా హర్ష) ఎవరు? అతనికి ఉన్న రోగం ఏంటి? అంజిబాబులో ఉన్న ఆత్మ బక్క సూరిదే అని తెలిసిన తర్వాత పరమేశ్వర్ ఏం చేశాడు? అంజిబాబు శరీరం నుంచి ఆ ఆత్మ బయటకు వెళ్లిందా లేదా? రెస్టారెంట్ పెట్టాలన్న పరమేశ్వర్ కోరిక నెరవేరిందా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**విశ్లేషణ..** ఇది ఒక రొటీన్ కామెడీ హారర్ చిత్రం. తెలుగు తెరపై ఇలాంటి కథలు కొత్తేమీ కాదు. ఒక ఆత్మ ఉండడం, దానికో ఎమోషనల్ ఫ్లాష్‌బ్యాక్, చివరికి దాని కోరిక నెరవేర్చడం–ఈ ఫార్ములాలోనే ఈ సినిమా కూడా సాగుతుంది. అయితే ఇందులో దెయ్యాన్ని తిండిబోతుగా చూపించడం కాస్త కొత్తగా అనిపిస్తుంది. సినిమా ప్రారంభం తాంత్రిక పూజ సన్నివేశంతో మొదలైన వెంటనే కథ హైదరాబాద్‌కు మారుతుంది. హీరో పరిచయ సన్నివేశంతో అసలు కథ మొదలవుతుంది. డబ్బుల కోసం యూట్యూబ్ వీడియోలు చేయాలనుకోవడం, గోస్ట్‌హౌస్‌కి వెళ్లడం, అక్కడ జరిగే సంఘటనలు నవ్వులు పంచుతాయి. అయితే ఇలాంటి తరహా కామెడీని మళ్లీ మళ్లీ చూపించడం ప్రేక్షకులకు బోర్ కొట్టవచ్చు. ఇక అంజిబాబు పాత్ర ఎంట్రీ.. అతడిలో బకాసుర ఆత్మ వెళ్లిన తర్వాత స్టోరీ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది.

ఫస్టాఫ్‌తో పోలిస్తే సెకండాఫ్ మెరుగ్గా ఉంది. బక్క సూరి ఫ్లాష్‌బ్యాక్ సన్నివేశాలు ఎమోషనల్‌గా ఉంటాయి. ఆత్మను ఉపయోగించి డబ్బు సంపాదించే సన్నివేశాలు బాగా అలరిస్తాయి. అయితే ప్రీ-క్లైమాక్స్ లో వచ్చే అల్లరి దెయ్యాల కామెడీ ట్రాక్ అంతగా ఆకట్టుకోదు. క్లైమాక్స్ ను ఎమోషనల్ గా మలిచే ప్రయత్నం చేశారు. రొటీన్ కామెడీ హారర్ కథే అయినా తిండిబోతు దెయ్యం మాత్రం కొన్ని చోట్ల నవ్వులు పూయిస్తుంది.

**నటినటులు..** టాలీవుడ్‌లో కమెడియన్‌గా అలరించిన ప్రవీణ్, ఈ సినిమాలో హీరోగా నటించాడు. సినిమా భారాన్ని తన భుజాలపై వేసుకుని, కామెడీతో పాటు ఎమోషనల్ సన్నివేశాల్లోనూ చక్కగా నటించాడు. వైవా హర్ష పాత్ర తెరపై తక్కువ సమయమే కనిపించినా, తనదైన శైలిలో ప్రేక్షకులను మెప్పించాడు. అంజిబాబు పాత్రలో ఫణి నటన సినిమాకు ఒక ప్రధాన బలం. చాలా రోజుల తర్వాత వెండితెరపై కనిపించిన కృష్ణ భగవాన్, ఒక హోటల్ యజమానిగా తన పంచ్ డైలాగులతో నవ్వులు పూయించారు.

**సాంకేతికంగా..** సాంకేతిక అంశాల పరంగా సినిమా పర్వాలేదనిపిస్తుంది. దర్శకుడు ఎస్‌జే శివ చేసింది మొదటి సినిమా అయినా చాలా సినిమాలు చేసిన అనుభవం ఉన్నట్లు కనిపిస్తది. సినిమాటోగ్రఫీ ఆకట్టుకునేలా ఉంది. పాటలు, నేపథ్య సంగీతం జస్ట్ ఓకే. ఎడిటింగ్ విషయంలో ఇంకాస్త జాగ్రత్త తీసుకుని ఉండాల్సింది. ముఖ్యంగా ఫస్టాఫ్‌లో కొన్ని సీన్లను మరింత క్రిస్పీగా కట్ చేసి ఉంటే బాగుండేది. నిర్మాణ విలువలు మాత్రం చక్కగా ఉన్నాయి.

## ఓటీటీలోకి 'కొత్తపల్లిలో ఒకప్పుడు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి & ప్రవీణ పరుచూరి నిర్మించారు. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వంటి నూతన నటీనటులు వెండితెరకి పరిచయం అవ్వగా.. ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా' (Aha)లో ఈ సినిమా ఆగష్టు 22 నుంచి విడుదల కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది 1997 నాటి కొత్తపల్లి అనే మారుమూల గ్రామం కథ. ఊరి ప్రజలకు అప్పులిచ్చి, వడ్డీలతో పీడించేవాడు అప్పన్న (రవీంద్ర విజయ్). అతని దగ్గరే పనిచేసే రామకృష్ణ (మనోజ్ చంద్ర), ఆ ఊరి జమీందార్ రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌనిక)ని చిన్నతనం నుంచే ప్రేమిస్తాడు. అయితే, తన ప్రేమను ఆమెకు చెప్పే క్రమంలో అతనికి మరో అమ్మాయితో బలవంతంగా పెళ్లి ఫిక్స్ అవుతుంది. మరోవైపు, అప్పన్న ఆకస్మిక మరణం తర్వాత ఆ ఊరిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి? రామకృష్ణ సావిత్రిని పెళ్లి చేసుకోవడానికి ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడు? అప్పన్న పట్ల ఆ ఊరి జనానికి ఉన్న భయం అపారమైన భక్తిగా ఎలా మారింది? అప్పన్నకు, రెడ్డికి మధ్య ఉన్న వైరం ఏమిటి? అసలు చివరికి రామకృష్ణ ఎవరిని పెళ్లి చేసుకున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

